**EODH TELUGU BOOK NO: 2**

# జూనియర్ జాక్సన్, ఒమొబొరియొవొ యొక్క భిన్నమైన బోధనలు (2వ భాగం)

మేము ఇదివరకే వాగ్దానము చేసినరీతిగా, ఇప్పుడు ఈ యొక్క తనకుతానుగా, స్వతహాగా అపొస్తలుడని ప్రకటించుకున్నటువంటి రేమండ్ జాక్సన్ యొక్క భిన్నమైన బోధనలు మా దృష్టికి వచ్చినవి గనుక మేము ఇప్పుడు వాటిని మరలా బయలుపరుస్తున్నాము.

✶ మేము ఈ విషయమును చెప్పుటకు చాలా చింతించుచున్నాము అదేమనగా రేమండ్ జాక్సన్ గారు మేము అతని భిన్న బోధనలను బయలుపరిచిన కొద్ది రోజులలోనే అతడు మృతి చెందియున్నాడు తర్వాత ఆయన యొక్క స్వంత సంఘస్తులు ఆయన యొక్క అంతర్జాలము (website) లో ఈ క్రింది లేఖను పెట్టారు. దానిని ఇప్పుడు మీకు చూపించి, తర్వాత దీని మీద నా ప్రతిస్పందనను ఇస్తున్నాను.

**"మా యొక్క సహోదరుడు మరియు మమ్ములను విడిచి వెళ్లిన మా పాస్టర్ జాక్సన్ గారికి శ్రద్ధాంజలి".**

2004వ సంవత్సరం డిశంబర్ మాసం 4వ తేదీన మా యొక్క ప్రశస్త సంఘకాపరి, సహోదరుడు, స్నేహితుడు మరియు ఈ లవొదికయ సంఘకాలానికి అపొస్తలుడు మరియు నక్షత్రం అయిన పాస్టర్ రేమండ్. M. జాక్సన్ గారిని దేవుడు పిలిచియున్నారు. అయితే ఈ విషయమును మేము ముందుగా ఊహించలేకపోయాము. దేవుడు ఈయనను మరికొంత ఉన్నతమైన స్థలమునకు మరియు కొద్దికాల విశ్రాంతి కొరకు పైకి పిలిచి యున్నారు...గృహమునకు వెళ్లియుండగా ఈ యొక్క 5 విధములైన పరిచర్య ( five fold ministry ) మరికొంత కాలము కొనసాగవలసియున్నది. ఈ యొక్క కార్యాలయమునకు ఎంతమంది అయితే పిలువబడ్డారో వారంతా దేనికొరకు నిలువబడాలో తెలుసుకొనవలెను ఎందుచేతననగా వారు ఈ యొక్క అపొస్తలుడు క్రింద చాలా సంవత్సరాలు కూర్చొని ఈయన యొక్క నమ్మకమైన బోధనలను విన్నారు మరియు ఈయనను ప్రేమించారు మరియు గౌరవించారు. మరియు ఈయన యొక్క సొంత సంఘంలో ఉన్న మేమందరం కూడా ఆలాగే చేశాము. ఆయనను ప్రేమించి మరియు గౌరవించిన మేమందరము నిజముగా ఆయనను కోల్పోయిన లోటుగా భావిస్తున్నాము. అయితే సాతానుడు మమ్ములను ఏ రీతిగా కూడా తప్పుడు నిరీక్షణతో ప్రక్కకు నెట్టకుండా జాగ్రత్తపడగలము. మేము ఇంకా మరి కొద్ది నిశ్చయతతో యుద్ధాన్ని కొనసాగించగలము. అనగా ఆయన మాకు దేవుని వాక్యముతో ఎలా అతుక్కుని ఉండాలో నేర్పించిన దానిని మేము జ్ఞాపకం చేసుకొనుచూ మా మార్గమధ్యలో ఎటువంటి ఆటంకాలు ఎదురైనా ముందుకు సాగెదము.

అవును, మేము ఆయనను కోల్పోయినట్లుగా భావిస్తున్నాము. అయితే ఆయనను మేము వెనకకు రమ్మని పిలువలేము. అలా మేము పిలువగలము గానీ పిలువము. ఆయన తన పరుగును పరుగెత్తి తన పనిని తుదముట్టించెను. మరియు ఆయన ఎక్కడైతే ఉన్నాడో మేమంతా అక్కడే ఉండవలెనని కోరుచున్నాము. ప్రభువైన యేసూ రమ్ము(ప్రకటన:22:21). మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క కృప మీ అందరికీ తోడుగా ఉండును గాక. ఆమేన్. (ఆ కరపత్రము యొక్క సంపాదకుడు).

✶ <u>E.O.D.H ప్రతిస్పందన</u>:- ప్రియమైన దేవుని పిల్లలారా ప్రజలు ఎంత మోసపోతున్నారో చూచారా. **ఆయన యొక్క బోధనలు తప్పు అని ఆయన మరణమే నిరూపిస్తున్నది**. ఒకవేళ ఆయన యొక్క ఉపదేశములు నిజమైనవి అయినచో అప్పుడు మనకు ఆయన మరణము ద్వారా అర్థమగుచున్నదేమనగా **ఏడు ఉరుములలో ఒక ఉరుము మరణించెను**. అయితే ఇంకా ఆరు ఉరుములు మిగిలిపోయెనా? NO ! అలాంటిది దేవుని వాక్యంలో ఏదియునూ లేదు. కావున ఆయన యొక్క అనుచరులు లేదా శిష్యులు, ఆయన యొక్క నాశనకరమైన బోధనలు మరియు తప్పులను తెలుసుకుని మేము బయలుపరుస్తున్న ఈ వివరణ ద్వారా గ్రహించి అట్టి తప్పులనుండి తిరుగవలసిందిగా కోరుచున్నాము.

✶ ఆయనకు వారు అర్పించిన శ్రద్ధాంజలి మిస్టర్ జాక్సన్‌ను గూర్చి ఎంతో బుద్ధిహీనతలోనున్నది. మరియు ఆ

శ్రద్ధాంజలిని వ్రాసిన ఆ రచయిత ఎంతో నిజాయితీ లేనివాడు. ఎందుకనగా ఐదు విధములైన పరిచర్య ఇంకా జాక్సన్ తరువాత ఇంకా కొద్దికాలము కొనసాగుతుంది అని చెప్పాడు. ఎందుకనగా మృతి చెందిన ఈ ముఖ్య అపొస్తలుడు అంత్యకాల పెండ్లికుమార్తెను ఎత్తబాటు వరకు ( వధువును ) నడిపిస్తానని తన బోధనలలో చెప్పాడుకదా.

★ **అపొస్తలుడైన జాక్సన్ యొక్క భిన్నమైన స్వీయ ప్రకటనలను గూర్చిన పరిశీలన మరియు స్వంత మాటలు** : ఇప్పుడు నేను మీకు ఈ క్రింద ఇవ్వబోవుచున్న కొటేషన్ (స్వంతమాట) అనునది జాక్సన్ యొక్క ఒక ఏజెంట్ అయిన **ఆమోన్ సేగన్ ఒమొబొరియొవొ** (లాగోస్, నైజీరియా) ఇతడు తనకు తానుగా అపొస్తలుడుగా ప్రకటించుకుంటూ బైబిల్ ఫెయిత్ టెబర్నికల్ (B.F.T) సంఘానికి కాపరిగా పనిచేయుచున్నాడు. మరియు ఇతడు జాక్సన్ యొక్క తప్పుడు బోధనలను మరియు భిన్నబోధనలను సంపూర్ణముగా మద్దతునిచ్చుచున్నాడు. ఎందుకనగా ఒమొబొరియొవొ అను ఇతడు గొప్పపరిచర్యను కలిగియుండబోవునని జాక్సన్ గారు చెప్పారంట.

ఇప్పుడు నేను ఇవ్వబోవుచున్న ఈ క్రింది కొటేషన్‌లు అపొస్తలుడైన ఒమొబొరియొవొ గారి స్వంత అంతర్జాలము ( website ) నుండి తీయబడినవి. మరియు అతని పుస్తకాలైన "రేమండ్ జాక్సన్-దేవుడు ఒక ప్రమాణమును పైకి ఎత్తినపుడు" మరియు "రాబోవుచున్న అతడు" అను గ్రంథముల నుండి గ్రహింపబడినవి.

★ **అపొస్తలుడైన ఆమోస్ ఒమబొరియొవొ యొక్క మాట :-** "...ఆయన యొక్క పరిచర్య ఎత్తబడే వరకు భూమి మీద ఉంటుంది...మరియు మనలను ఖచ్చితముగా ఎత్తబాటు గుండా నడిపిస్తుంది...వేచియుండండి మరియు చూడండి!...ఎత్తబడే వరకు మీరు పోరాడవలసిన పరిచర్య ఇదే. మనము చూచెదము".( రాబోవుచున్న అతడు ).

"...ప్రవక్త ఇతనికి అధికారపూర్వకముగా చెప్పినదేమనగా ఈయన (సహో: జాక్సన్) స్వారీ చేయుచున్న తెల్లని గుర్రము దేవుని వాక్యమనే శక్తికి సాదృశ్యముగానున్నది.( i.e. లేఖనములను మరియు సత్యములను బయలుపరిచే అధికారము )...మరియు ఇది చూపించుచున్నదేమనగా సార్వత్రిక వధువు యొక్క న్యాయకత్వం మీద అధికారము, ఇది సహో॥ బ్రెన్‌హాం గారి మీద ఉంచబడెను మరియు పిమ్మట అది మోషే మరణము తర్వాత యెహోషువా మీదకు ఎలాగైతే వచ్చినదో జాక్సన్ గారి మీదకు కూడా అలానే వచ్చినది అనగా గతములో ఏలియా తర్వాత ఎలీషా మీదకు వచ్చిన రీతిగా అలాగే పౌలు గారు నిష్క్రమించిన తరువాత యోహాను మీదకు న్యాయకత్వ దుప్పటి వచ్చిన రీతిగా...

...రేమండ్ జాక్సన్ గారు ఈ ఘడియకు సంబంధించిన మనిషి. ప్రవక్త యొక్క మరణము తర్వాత ఈ దినము కొరకు కోల్పోయిన పరిచర్యను మరలా ఒకటిగా చేయుటకు...ఈ దినము కొరకు దేవుని స్వరము...ఇతడు ఈ ఘడియ కొరకు మరియు ఈ దినము కొరకు అన్యజనులకు యేసుక్రీస్తు యొక్క అపొస్తలుడుగానున్నాడు...మరియు వారిలో ఎవరు ముఖ్య అపొస్తలుడు అనే విషయము ఆది అపొస్తలులకు తెలుసు.

...మలాకీ 4:6 (B) ఏలియా యొక్క పరిచర్య ఎఫిసీ 4: 11-12 లో నున్న అపొస్తలిక్ పరిచర్యను ఉత్పత్తి చేసినది. అయితే ఇది ముఖ్య అపొస్తలుడైన రేమండ్ జాక్సన్ గారి ద్వారా జరిగియున్నది.

★ **గమనిక : భిన్నమైన బోధ అనగా జాక్సన్ గారి అబద్ధ బోధ. జ.వా.ఇ.౧ జవాబు అనగా ఆ బోధకు ఇచ్చే మా యొక్క వివరణగా చదువరులు గమనించగలరు.**

★ **భిన్న బోధ నెం: 659: ధర్మశాస్త్రము చెప్పుచున్నదేమనగా తన భర్తకు నమ్మకత్వంగాలేని, విడాకులు ఇవ్వబడిన స్త్రీ మరలా వివాహము చేసుకొనవచ్చును.**

★ **జాక్సన్ మాట :** ద్వితీ॥ 24:1 " ఒకడు స్త్రీని పరిగ్రహించి ఆమెను పెండ్లిచేసికొనిన తరువాత ఆమె యందు మానభంగసూచన ఏదో ఒకటి అతనికి కనబడినందున...( దీని అర్థము ఏమనగా ఆ పురుషుని యొక్క భార్య అతని పట్ల అపనమ్మకముగా లేక విశ్వాసము లేని వ్యక్తిగా ప్రవర్తించుట ) ఆమె మీద అతనికి ఇష్టము తప్పినయెడల, అతడు పరిత్యాగ పత్రము వ్రాయించి ఆమె చేతికిచ్చి తన ఇంట నుండి ఆమెను పంపివేయవలెను. ఆమె అతని ఇంట నుండి వెళ్లిన తరువాత ఆమె వేరొక పురుషుని పెండ్లిచేసుకొనవచ్చును"....ఇచ్చట ధర్మశాస్త్రము చెప్పుచున్నదేమనగా విడాకులు ఇవ్వబడిన ఈ స్త్రీ వెళ్లి వేరొక పురుషునికి భార్యగా ఉండవచ్చును.

★ **E.O.D.H జవాబు:** అవిశ్వాస పాత్రురాలుగా ఉండుట వలన ఒక స్త్రీకి విడాకులు ఇవ్వవచ్చును అని పై లేఖనము ఏ విధముగా కూడా సూచించుటలేదు. అపొస్తలుడైన జాక్సన్ గారు అపవిత్రత సూచనకు మరియు అవిశ్వాసపాత్రురాలుగా ఉండుటకు కూడా తేడా తెలియని వాడు. ఈ లేఖనములో చూపించబడిన అపవిత్రత అనునది అపవిత్రతలో జీవించటం గూర్చి చెప్పటలేదు. జాక్సన్ గారు ప్రభువుకన్నా, ఆయన యొక్కప్రవక్తకన్నా గొప్పవాడేమీ కాదు.

ఒకవేళ లేఖనాలలో అటువంటి షరతులు మీద ఒక స్త్రీ మరలా పెండ్లి చేసుకొనవచ్చును అనేది సత్యమైతే దేవుడు ఆయన ప్రవక్తకు వివాహము మరియు పరిత్యాగము అను ప్రత్యక్షతను ఇచ్చినప్పుడు ఆయన ఆత్మ ద్వారా ఆ విషయము చెప్పి ఉండేవాడు కదా.

★ **మరలా పెండ్లి చేసుకోకూడదు అనేది అతనిని (పురుషుని) ఉద్దేశించి చెప్పబడలేదు గానీ ఆమె ఎట్టి పరిస్థితిలోను చేసుకొనరాదని:**

★ **ప్రవక్త మాట :** "చూచారా, ఆమె యొక్క భర్త ఇంకా జీవించేయున్నాడు కావున ఏ పురుషుడు ఆమెను పెండ్లాడరాదు. ఆమె ఏమి చేయుచున్నది మరియు ఆమె ఏమైయున్నది గమనించండి అయితే ఆమె భర్త జీవించేయున్నాడు. ఆమెకు ఏ విధమైన అవకాశము లేదు అయితే ఇది అతని కొరకు కాదుగానీ ఆమె కోసమే. అర్థమైనదా? మాటను నీవు కొనసాగించవలసియున్నావు. చూచారా? **అతడు చేసుకోరాదని ఏమీ చెప్పబడలేదు గానీ ఆమె మాత్రమే చేసుకోరాదు.** చూచారా? ఆమె కొరకు మాత్రమే అతని కొరకు కాదు. అదియే బైబిలు ఖచ్చితముగా చెప్పుచున్నది. "ఆమె కొరకు మాత్రమే"**...మరల పెండ్లి చేసుకొనరాదు అనేది అతని గూర్చి కాదు గానీ ఆమె గూర్చి మాత్రమే .**

రోమా-7:2-3 "భర్తగల స్త్రీ, భర్త బ్రతికియున్నంత వరకే ధర్మశాస్త్రము వలన అతనికి బద్ధురాలు గాని, భర్త చనిపోయిన యెడల భర్త విషయమై ధర్మశాస్త్రము నుండి ఆమె విడుదల పొందును. కాబట్టి భర్త బ్రతికియుండగా ఆమె వేరొక పురుషుని చేరినయెడల వ్యభిచారిణియనబడును గానీ భర్త చనిపోయిన యెడల ఆమె ధర్మశాస్త్రము నుండి విడుదల పొందెను గనుక వేరొక పురుషుడుని వివాహము చేసికొనినను వ్యభిచారిణి కాకపోవును".

మత్తయి-5:32 "నేను మీతో చెప్పుచున్నదేమనగా వ్యభిచారమును బట్టి గాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు. విడనాడబడిన దానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నాడు".

★ **భిన్నబోధ నెం: 660: "ఒక విశ్వాసి తన యొక్క భార్యకు విడాకులు ఇవ్వరాదు".**

★ **జాక్సన్ యొక్క మాట:** విశ్వాసియైన ఒక పురుషుడు తన భార్యకు విడాకులు ఇవ్వరాదు...విడాకులు క్రియలో ఒక విశ్వాసి ఆ క్రియను ప్రారంభించరాదు. (జాక్సన్ గారి వివాహము మరియు విడాకుల వర్తమానము నుండి).

★ **E.O.D.H జవాబు : ఒక పురుషుడు తన భార్యను తన ఇంట నుండి విడాకులిచ్చి తోలివేయవచ్చు.**

★ **ప్రవక్త మాట:** ఒక పురుషుడు తన భార్యను తన ఇంటి నుండి తోలివేయవచ్చు లేదా విడాకులు ఇవ్వవచ్చు పిమ్మట వేరొక స్త్రీని పెండ్లాడవచ్చును అయితే స్త్రీ మాత్రము తన భర్తకు విడాకులిచ్చి వేరొకరిని పెండ్లాడరాదు.(విడాకులు మరియు పరిత్యాగము 65-0221 ఉదయం).

★ **నీవు నీ భర్తకు వ్యతిరేకముగా వ్యభిచరించావు కావున అతడు నిన్ను పంపివేయవచ్చు:**

★ **ప్రవక్త మాట: "**నీవు నీ భర్తకు వ్యతిరేకముగా వ్యభిచరించావు...కావున నీ భర్త నీతో జీవించుటకు ఇంకా ఇష్టపడినచో అది అతని ఇష్టం. అతడు ఇప్పుడు దానిని చేయనవసరంలేదు...అతడు నిన్ను క్షమించనిచో అప్పుడు అది తన సొంత పని. అయితే అతడు నిన్ను దూరంగా ఉంచివేయవచ్చు. అది నిజము.(ప్రశ్నలు మరియు జవాబులు 64-0823).

నేను మీతో చెప్పుచున్నదేమనగా - వ్యభిచార కారణమును బట్టిగాక, తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు. (మత్తయి-5:32).

★ **భిన్నబోధ నెం: 661: " బుద్ధిలేని కన్యకలు శ్రమల కాలములో గొర్రెపిల్ల యొక్క రక్తములో వారి వస్త్రములు ఉతుక్కొని వాటిని తెలుపుగా చేసుకుందురు".**

★ **జాక్సన్ గారి మాట :** ...మత్తయి-25 : 1-13 లోను మరియు ప్రకటన గ్రంధము 7వ అధ్యా॥లో కనిపిస్తున్న మహా గొప్ప జనసమూహములు వీరంతా బుద్ధిలేని కన్యకలు మరియు వీరు గొర్రెపిల్ల యొక్క రక్తములో తమ వస్త్రములు ఉతుకుకొని తెల్లగా చేసుకుందురు. ఎప్పుడు? ఆ మహా గొప్ప శ్రమకాలములోనే. ప్రకటన-7:9-14.

★ **E.O.D.H జవాబు:** ఎత్తబడే సమయంలో గొర్రెపిల్ల యొక్క రక్తము కరుణాపీఠము నుండి తొలగించబడుతుంది. కాబట్టి మహాశ్రమల కాలములో ఏ ఒక్కరు కూడా గొర్రెపిల్ల రక్తములో కడుగబడుట ఉండదు. దేవుని ప్రవక్త చెప్పినదేమనగా బుద్ధి లేని కన్యకలు వాస్తవముగా రక్తము క్రింద ఉండరు కాబట్టి వారి యొక్క శుద్ధీకరణ కోసము వారు శ్రమకాలము గుండా వెళ్లారు. ప్రకటన-7:9-14 అనునది మహాశ్రమల కాలము గూర్చి చెప్పబడుట లేదు గానీ మన జీవితములో ఎదురయ్యే పరీక్షలు, సమస్యలు మరియు శ్రమలు మొ॥ వాటిని గూర్చి చెప్పుచున్నది.

★ **ప్రవక్త మాట :** ...వారు మరణించుటకు గల కారణమేమనగా, వారు వారి యొక్క శుద్ధీకరణ కొరకు శ్రమకాలపు పరీక్ష గుండా వెళ్లారు. ఎందుచేతనగా వారు వాస్తవముగా రక్తం క్రింద లేరు. వారు అనుకొనుచున్నారు వారు ఉన్నారు అని గానీ వారు లేరు. యేసుక్రీస్తు యొక్క రక్తము పాపము యొక్క ప్రతీ లక్షణాన్ని, నీ నుండి దూరముగా తీసివేసినప్పుడు వారు మరల వారి శుద్ధీకరణ కోసము ఎలా శ్రమలగుండా వెళ్లారు అయితే నీవు ఇదివరకే మరణించావు. మరియు నీ జీవము దేవుని ద్వారా మరియు పరిశుద్ధాత్మ ద్వారా ఆయనలో దాచబడినది. మరి నీవు దేనికొరకు తీర్పుతీర్చబడతావు? శుద్ధీకరణ కొరకు ఎక్కడకు వెళ్తావు? పాపము లేనివానిగా, పరిపూర్ణునిగా క్రీస్తులో నీవు ఉన్నప్పుడు మరి దేని కొరకు నీవు శుద్ధీకరింపబడతావు? ...అయితే ఈ యొక్క నిద్రిస్తున్న గుంపు మాత్రము అలా వెళ్లలేరు. (మొదటి ముద్ర-18.3.63).

★ **అది వధువు, అన్య వధువు :**

★ **ప్రవక్త మాట** : ...వీరు మహా శ్రమల నుండి వచ్చినవారు... ( పరిశుద్ధ బండరాళ్ళు గా పిలువబడిన వారు, నవ్వబడినవారు, హింసింపబడినవారు మరియు ప్రజలందరి చేత ఎగతాళి చేయబడివారు) మహా శ్రమల నుండి బయటకు వచ్చినవారు మరియు వారు వస్త్రములను ఉతుకుకొనిన వారు...( గమనించండి! ) ...వారు దేవుని సింహాసనము ఎదుటనున్నారు... (భార్య ఎక్కడ ఉంటుందండి? రాణి ఎక్కడ ఉంటుంది? అదియే వధువు అనగా అన్యవధువు) ...మరియు వారు దేవాలయములో రాత్రింబగళ్ళు సేవచేయుదురు...( నా భార్య నాకు రాత్రింబగళ్ళు నా వద్ద సేవచేయుచున్నది. చూచారా? అదియే యేసు యొక్క వధువు; అదియే అన్యవధువు.) (దేవుని ముద్ర 54-0514 ).

★ **గమనిక** : ఈ విషయములను గూర్చి ఇంకా మరిఎక్కువగా తెలుసుకొనగోరువారు ప్రవక్త వర్తమానమైన ప్రశ్నలు మరియు జవాబులు 154, 174 చూడగలరు. టేపు నెం: 54-0515 మరియు హెబ్రీయులకు ప్రశ్నలు, జవాబులు-సంపుటి 1. టేపు నెం: 57-0925.

<...అనేక శ్రమలు అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెనని వారిని హెచ్చరించిరి.> (అపొస్తలుల - 14: 22).

★ కావున అది మహాశ్రమలకాలము గూర్చి చెప్పబడుటలేదు గానీ మనము జీవితములో అనుభవించు శ్రమలను గూర్చి చెప్పుచున్నది.

★ **భిన్న బోధ నెం: 662 : ప్రకటన 5వ అధ్యాయములోనున్న క్రీస్తు మధ్యవర్తిగా మరియు ప్రధాన యాజకునిగా బలిపీఠము మీదనున్నాడు.**

★ **జాక్సన్ యొక్క మాట :** ఏడు ముద్రల గ్రంధమును అనగా చుట్టబడిన ముద్రల గ్రంధమును తన కుడిచేతిన పట్టుకుని కృపాసింహాసనం మీద కూర్చొనియున్న ఆ వ్యక్తిని అనగా యోహాను ఎవరిని చూసాడు? అతడు చూసినది సింహాసనం మీద ప్రధాన యాజకునిగా కూర్చొనియున్న యేసుని మాత్రమే. అనగా ఈ కృపాకాలములో విశ్వాసులు కొరకు తన యొక్క మధ్యవర్తిత్వపు పనిని చేయుచున్నాడు. ఆ సింహాసనము చుట్టూ గొప్ప తేజస్సు ఆవరించియున్నది ఎందు చేతననగా గుర్తించుకొనండి ఆ మహాగొప్ప నిత్యమైన ఆత్మ అనగా సమస్త విశ్వమును ఆవరించువాడు క్రీస్తుని ఆ పైకి తీసుకుని వెళ్లి, కూర్చుండబెట్టి మరియు అతనికి శక్తిని మహిమను మరియు ఘనతను ఇచ్చియున్నాడు.(మత్తయి 26:64) కాబట్టి ఇదిగో

తండ్రి స్థానములో అచ్చట ఆయనను మీరు కన్నులతో చూచుచున్నారు గదా.(అది కుడి చేతి యొక్క శక్తి మరియు మహిమ.) (జాక్సన్ గారి "పట్టుకుని పోవుట" అనే వర్తమానం నుండి).

★ **E.O.D.H యొక్క సమాధానం :**"అది కృపా సింహాసనము కాదు"

★ **ప్రవక్త యొక్క మాట:** అయితే మీరు ఇక్కడ గమనించండి అది కృపాసింహాసనం కాదు, ఎందుకనగా అచ్చట ఉరుములు, మెరుపులు మరియు స్వరములు ఉన్నవి. అయితే చూడండి కృపాసింహసనం వద్ద ఉరుములు మెరుపులు ఉండజాలవు. కావున అది తీర్పు సింహాసనము (ప్రకటన 4వ అధ్యాయము-కృప మరియు తీర్పు సింహాసనము).

★ **భిన్నమైన భోధ నెం: 663 : ప్రకటన గ్రంధము 1వ అధ్యాయములో నున్న క్రీస్తు తన భుజము చుట్టూ పొడుగాటి దట్టిని ధరించి ఒక ప్రధాన యాజకునిగానున్నాడు.**

★ **జాక్సన్ గారి యొక్క మాట:** మొట్టమొదట అధ్యాయంలో మీరు గమనించండి యోహాను యేసును చూచినప్పుడు, యోహాను చూచుటకు వెనుకకు తిరిగినప్పుడు ఆయన ఒక తెల్లని వస్త్రం ధరించుకొని యుండెను. ఆయన వెంట్రుకలు హిమము వలె ధవళముగా ఉండెను, ఆయన నేత్రములు అగ్ని జ్వాలలవలెను, ఆయన పాదములు మండుచున్న ఇత్తడి వలెను మరియు ఆయన స్వరము విస్తార జలప్రవాహ ధ్వని వలెనున్నది మరియు ఒక ప్రధాన యాజకుని స్థానములో తన భుజముల చుట్టూ బంగారు దట్టీని ధరించుకుని యుండెను. ఇది యోహానుకు యేసు పరమునకు ఎక్కిపోయాడని మరియు మన ఒప్పుకోలుకు ప్రధాన యాజకునిగా అక్కడ పని చేస్తున్నాడని ఒక దృశ్యరూపకమైన ఉద్దేశముతో చెప్పబడినది... మరియు ఆయన అక్కడ కృపాకాలము ముగిసేవరకు యాజకునిగా ఉంటాడు. (ప్రకటన గ్రంధం యొక్క కాలక్రమ పట్టిక -1 వ భాగం)

★ **E.O.D.H యొక్క సమాధానం :** " ఆయన ప్రధాన యాజకుడు కాదు - ఆయన న్యాయాధిపతి."

★ **ప్రవక్త యొక్క మాట:** " మరియు ఆ మధ్యలో... ( అనగా అది మధ్యనున్నది)... ఆ యొక్క బంగారు దీప స్తంభములవలె కన్పించుచున్న... పాదములు మట్టుకు దిగుచున్న వస్త్రము ధరించియున్న మనుష్య కుమారుడు తన భుజములు మీద మెరియుచున్న బంగారు దట్టీని ధరించికొని యుండెను. ఇప్పుడు ఇచ్చట ఇది ప్రభువు దినము అనే సిద్ధాంతము వాస్తవమే అనే దానికి ఋజువు ఉన్నది. ఆయనను మీరు గమనించారా? ఆ సమయంలో అతడు యాజకుడు కాదు; అతడు రాజు కూడా కాదు గానీ ఒక న్యాయాధిపతిగానున్నాడు.

గమనించండి, ఒక యాజకుడు అనగా ప్రధాన యాజకుడు పరిశుద్ధ స్థలములోనికి పరిచర్య చేయడానికి వెళ్లినపుడు అతడు తన నడుము చుట్టూ కట్టుకొని యుండాలి. అది తన నడుము చుట్టూ ఉండాలి. అంతేగానీ భుజములు మీద ఉండరాదు. అయితే ఇచ్చట బయటకు వచ్చుచున్న ఈయన తన భుజములు మీద మరియు ఛాతి చుట్టూ నడికట్టును ధరించియుండెను. మరియు ఒక బంగారు దట్టీని పైన వేసుకుని యుండెను. దాని అర్థమేమిటి? ఒక న్యాయవాది, ఒక న్యాయాధిపతి, **భుజములు మీద దట్టీని పైగా ధరించుకొనిన వ్యక్తి న్యాయాధిపతి అవుతాడు గానీ యాజకుడు కాలేడు.** చూచారా, ఆయన తన యొక్క యాజకత్వపు పనిలో ఇప్పుడు లేడని అది సూచించుచున్నది. యోహాను ప్రభువు యొక్క దినములోనికి నేరుగా వెళ్లి ఆయన న్యాయాధిపతిగా రావడం చూచాడు. ( పత్మాసు దర్శనము 60-1204 సా॥ ).

★ **ప్రవక్త మాట : ...171...**ఒక బంగారు దట్టీ ఆయన భుజములు పైన...అది నిజము, అది ఇచ్చట పైన ఉన్నది. ఆయన ఒక న్యాయాధిపతిగానున్నాడు. (పత్మాసు దర్శనము 60-1204 సా॥).

★ **ప్రవక్త మాట :** మరియు మనము ఆయనను ప్రభువు దినమునందు చూడగలము మరియు అతడు ప్రభువును చూచినపుడు అతని తల మంచువలె తెల్లగానున్నది. అనగా అది న్యాయాధిపతికి గుర్తు అని మనకు తెలియును.

మరియొక విషయమేమనగా అపుడు ఆయన యాజకునిగా లేడు ఎందుకనగా యాజకుడు సేవచేసినపుడు దట్టీని నడుము చుట్టూ కట్టుకుంటాడు గానీ ఇచ్చట ఈయన దట్టీని భుజములు చుట్టూ కట్టుకున్నాడు. అతడు న్యాయాధిపతి అని దాని అర్థము. ఆమేన్. మరియు ఆయన ఏడు దీప స్తంభముల మద్య సంచరించుచున్నట్లు మనము చూచుచున్నాము. ( తుయతైర సంఘకాలము 60-1208).

★ **భిన్నమైన బోధ నెం: 664 : "నూతనముగా జన్మించుట అనగా పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుకొనుటయే".**

★ **జాక్సన్ యొక్క మాట:** ....నూతనముగా జన్మించుట అనగా పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుటయే...(సాక్షాధారమును పరిశోధించుట -అది ఏమిటి?)

...గుర్తించుకొనండి, నూతన జన్మ అనునది ఒక వేరే విషయముకాదు గానీ పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఇది, అది ఒకటే...వారు పరిశుద్ధాత్మను పొందుకొనలేరు గనుక వారు నూతనముగా జన్మించలేదు అని క్రీస్తుకు తెలుసు! ...(లూకా-22:32)...ప్రియులారా నూతన జన్మ లేక మార్పుచెందుట లేక రక్షించబడుట అనునవి పెంతుకోస్తుకు ముందు శిష్యులు ఎక్కడైననూ పొందుకున్నచో క్రీస్తు అపొ॥1:4-8 లో చెప్పినదానికి నిజమైన విలువ లేకుండా ఉంటుంది కదా (జాక్సన్ గారి నూతన జన్మ వర్తమానం నుండి).

★ **E.O.D.H జవాబు:** ఈ అంశము మీద జాక్సన్ స్థాపించిన సిద్ధాంతము దేవుని వాక్యమునకు మరియు ప్రవక్త వర్తమానమునకు వ్యతిరేకముగానున్నది.

★ **ప్రవక్త మాట:**37...మరియు నూతన జన్మ అనగా...పరిశుద్ధాత్మ బాప్తిస్మమే నూతన జన్మ అనేది, ఇపుడు అది తప్పు. పరిశుద్ధాత్మ బాప్తిస్మము అనేది నూతన జన్మకు భిన్నమైనది. నూతన జన్మ అనగా నీవు తిరిగి జన్మించినప్పుడు. **పరిశుద్ధాత్మ బాప్తిస్మము అనగా ఆ జన్మ మీద సేవ కొరకు శక్తి దిగిరావటము.** మరియు అదే గుంపు పరిశుద్ధాత్మ బాప్తిస్మములో పెంతుకోస్తుకి వెళ్తుంది అది నిజము. (అవరోహణ లెక్కింపు 62-0909 ఉ॥).

★ **ప్రవక్త మాట:- 129**...ఈ ఉదయకాల సమయము వరకు నావలె ఒక వ్యక్తి నమ్ముచున్నాడని నాకు తెలియదు. నేను అక్కడకు వెళ్లుచుండగా చార్లెస్ పుల్లర్‌ను గూర్చి విన్నాను. నూతన జన్మయే పరిశుద్ధాత్మ బాప్తిస్మము కాదు అని అతడు కూడా నమ్ముచున్నాడు. నూతన జన్మ అనగా జన్మించుట. పరిశుద్ధాత్మ అనగా బాప్తిస్మము. చూచారా. ఉహ్. ఉహ్. మంచిది.(సంఘశాఖలకు నేనెందుకు వ్యతిరేకిని 62-1111 సా॥).

★ **భిన్నమైన బోధ నెం: 665:"నీ శరీరము మార్పు చెందకుండా ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారునిగా నీవు ప్రత్యక్షపరచబడలేవు".**

★ **జాక్సన్ యొక్క మాట** : "దేవుని కుమారుల ప్రత్యక్షతకొరకు సృష్టి మిగుల ఆశతో ఎదురుచూచుచున్నది". పౌలు చెప్పుచున్నదేమనగా దేవుని కుమారులను పైకి ఎత్తే అధికారమును ఇచ్చుట. పతనమైన ఈ సృష్టిని విడిపించుటకు! ఆ లేఖనమును నెరవేర్చుటకు నీకు మహిమ శరీరము కావలసియున్నది. కావున దేవుని కుమారులు ప్రత్యక్షపరచబడుట మరియు వారు నూతన శరీరములు పొందుకొనుటకు ముందుగా చేయు పనిని గూర్చి మొ॥ సిద్ధాంతముల విషయములలో జాగ్రత్తగా ఉండండి...మనము సహనముగా పుత్ర స్వీకారంలో రెండవదశ కొరకు అనగా దేవుని కుమారులు ప్రత్యక్షపరచబడుటకు కావలసిన దత్తత శరీరం కొరకు ఎదురుచూచెదము. ( జాక్సన్ యొక్క ప్రత్యక్షపరచబడిన దేవుని కుమారులు అను వర్తమానం నుండి).

★ **E.O.D.H జవాబు :** ఇటువంటి మనుష్యుడు ఇట్టి రకమైన దేవదూషణలు మాట్లాడడం చాలా ఆశ్చర్యంగా ఉంది.

1 యోహాను-3:8 < అపవాది యొక్క క్రియలను లయపరుచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను. తన శరీరము మార్పు లేకుండగానే యేసు ప్రత్యక్షపరచబడిన కుమారునిగా ఉండలేదా. అలాగే అపొస్తలులు కూడా. వారు వారి శరీరాలు విమోచింపబడకుండగానే దత్తపుత్రాత్మను పొందుకున్నారు.>

రోమా-8:15 < ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదు గానీ దత్తపుత్రాత్మను పొందితిరి. ఆ ఆత్మ కలిగిన వారమై మనము-అబ్బా, తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము.>

★ **ప్రవక్త మాట:** E-71...నేడు మనకు కావలసినది ఏమిటనగా అందరము కలిసికట్టుగా రావటము. మరియు ఒక ప్రార్థనా సభను మరియు పరిశుద్ధాత్మ యొక్క పుత్ర స్వీకారమును పంపించేవరకు మనము వేచియుండాలి, పరిశుద్ధాత్మను క్రిందికు పంపించేవరకు మరియు సంఘములో గల అపొస్తలులకు, ప్రవక్తలకు, ఉపదేశకులకు, సువార్తికులకు మరియు

కాపరులకు పంపించేవరకు. మనకు అదియే అవసరమైయున్నది. (ఆయన స్వరము వినుడి-60-0712 ).

**★ భిన్నమైన బోధ నెం: 666 : వెయ్యేండ్ల రాజ్యములో భూమి మీద నివశించుటకు ఒక జనాంగమును ఎన్నిక చేసుకొనుట కొరకు దేశములు మరియు ఇశ్రాయేలు దేశమునకు తీర్పు తీర్చబడును.**

**★ జాక్సన్ యొక్క మాట :** యావేలు ప్రవచనంలో మనము చూచినది ఏమనగా దేవుడు యెహొషాపాతు లోయలో అన్ని జాతులను సమకూర్చును మరియు అక్కడ వారికి తీర్పు తీర్చును...పిమ్మట క్రీస్తు ఒక రాజుగా తనకు తానుగా భూమి మీద స్థాపించబడతాడు అనగా వెయ్యేండ్ల పరిపాలనలోనున్న పాలితులు తీర్పు తీర్చబడి ఆ దినమునకు వెళ్ళే వరకు... మనుష్య కుమారుడు తన మహిమ సింహాసనం మీద (అనగా వెయ్యేండ్ల రాజ్య సింహాసనం మీద) ఆసీనుడై ఉన్నప్పుడు నన్ను వెంబడించు మీరు కూడా ఆ మరుసటి తరములో ఆ యొక్క పన్నెండు సింహాసనాలు మీద కూర్చొని ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రాలు వారికి తీర్పు తీర్చుదురు. మీరు చూచారా. యేసు తన సింహాసనం మీద ఆసీనుడై యున్నప్పుడు, అపొస్తులుడు కూడా వారి సింహాసనాలు మీద ఆసీనులై ఉండి ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రాలు వారికి తీర్పుతీర్చుదురు.

వేరే మాటలతో చెప్పాలంటే, నేను చెప్పుచున్నదేమనగా వారు చెదిరిపోయిన వారినుండి తేబడుదురు, వేరే జాతుల నుండి తీర్పు తీర్చబడుదురు. అనగా వెయ్యేండ్ల పరిపాలనలో జీవించుటకు ప్రతీ దేశము నుండి ప్రజలను ఎన్నిక చేసుకొనుట ద్వారా.(ప్రకటన గ్రంధము యొక్క కాలక్రమ పట్టిక -2 వ భాగం).

**★ E.O.D.H జవాబు :** పన్నెండు మంది అపొస్తులులు పన్నెండు సింహాసనాలు మీద ఆసీనులై ఇశ్రాయేలుకు తీర్పు తీర్చుట గూర్చి దేవుని ప్రవక్త దానిని నూతన భూమి మరియు నూతన యెరూషలేముకు ప్రయోగించాడు.

**★ ప్రవక్త మాట :** ... పరిశుద్ధ గ్రంధము చెప్పుచున్నదేమనగా వారి యొక్క మహిమ మరియు ఘనతను ఆ పట్టణములోనికి తీసుకునివత్తురు (ప్రకటన:22). అది మనకు నిరూపించుచున్నదేమనగా భూమి మీద రాజులు మరియు పరిపాలకులు ఉంటారని తెలియజేస్తుది. యేసు తన శిష్యులకు చెప్పాడు... మీరు పన్నెండు సింహాసనాలపై ఆసీనులై ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రముల వారికి ఆ దినమున తీర్పు తీర్చుదురు. చూచారా... ఇది దేనికంటెనూ ఉన్నతమైనటువంటి రాబోవుచున్న ఒక భూ సంబంధమైన పద్ధతి. దానిలో పాపమే ఉండదు. అయితే దానిలో పరిపాలకులుందురు మరియు ఆ నగరములో కూడా, ఆ నిత్యజీవ మార్గములోనికి ప్రతీది మోసకొనిపోవుబడువరకు. (ప్రశ్నలు మరియు జవాబులు -59-1223 ).

**★ ప్రవక్త మాట : ...** నగరము 1500 మైళ్ళు ఉంటుంది ... మరియు సింహాసనాలు మీద ఆసీనులై ఇశ్రాయేలు యొక్క పన్నెండు గోత్రముల వారికి తీర్పు తీర్చుదురని చెప్పలేదా? ... భూ రాజులు ఆ నగరములోనికి ప్రవేశించుదురు. యేసు వాగ్ధానము చేసిన రీతిగా వారంతా అపొస్తలుల న్యాయాధిపతి ముందుకు వచ్చెదరు. (పరలోక పెండ్లి కుమారుడు మరియు భూలోక పెండ్లి కుమార్తె యొక్క భవిష్య గృహము -64-0802 ).

**★ భిన్న భోధ నెం : 667: సంఘక్రమము అనేది ఆది సంఘములో లేనేలేదు, సంఘములో వారు క్రమాన్ని కలిగియున్నారు. అంతే గానీ సంఘక్రమాన్ని కాదు.**

**★ జాక్సన్ యొక్క మాట :** ఇందుచేతనే నా సంఘములో ఎన్నడూ సంఘక్రమాన్ని పెట్టలేదు. ఎందుకనగా అట్టి క్రమమును నేను ఆది సంఘములో చూడలేదు...

... సహో॥ బ్రెన్హాం గారు చెప్పిన దానితో నేను సవాలు చేయటలేదు గానీ ... ప్రభువైన యేసుక్రీస్తు నామములో నేను చెప్పుచున్నదేమనగా పౌలు గారు సంఘక్రమాన్ని ఎన్నడూ బోధించలేదు అయితే ఆయన చెప్పినది ఏమనగా సంఘములో ఒక క్రమము కల్గి ఉండాలని చెప్పాడు మరియు ఆయన చెప్పినదేమనగా సంఘములో పరిశుద్ధాత్మయే ఆధిక్యత కలిగియుండును. మరియు ఆరాధించువారు భక్తితోను మర్యాదగాను మరియు పెద్దలువలె ప్రవర్తించవలెను. అయితే అది సంఘక్రమానికి సుదూరమైనది. (అపొస్తలిక కార్యాలయము 1 వ భాగము -జాక్సన్ )...

.. కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 14 వ అద్యాయము... పౌలు గారు వారికి వరములను గూర్చి వ్రాయుచూ మరియు వరములను ఎలా ఏ విధానములో ఉపయోగించాలో చెప్పాడు. వారు సరిగ్గా ఎలా ప్రవర్తించాలో మరియు

సంఘములో క్రమము ఎలా ఉండవలెనో చెప్పాడు. మీరు నేను చెప్పినది గమనించండి అదేమనగా సంఘములో క్రమములో అంతేగానీ సంఘక్రమము కాదు ఈ రెండిటికీ మధ్య చాలా వ్యత్యాసమున్నది (జాక్సన్ గారి వర్తమానమైన అపొస్తలుల కార్యాలయము, 3వ భాగము).

★ **E.O.D.H జవాబు & ప్రవక్త మాట :** E-10... మనము క్రమమును కలిగియుండవలసియున్నది. చూచారా? మీరు కల్గిలేనిచో పౌలుగారు చెప్పారు సంఘమును క్రమములో ఉంచమని, అది నిజము కాదా? క్రమము అనేది సంఘానిది మరియు మనము చాలా వందనస్తులము. (అతని కొరకు నేను అంగీకరించెదను. 52-0718 ).

★ **ప్రవక్త మాట :** పౌలుగారు చెప్పియున్నారు అచ్చటనున్న ఆ పెంతుకోస్తు సంఘమునకు నేను వచ్చునపుడు చెప్పెను, దానిని నేను క్రమములో పెట్టెదను. అది క్రమములోనికి రావల్సియున్నది. ప్రతీది కూడా క్రమములో జరుగవల్సియున్నది, ఆత్మ క్రమములో పెట్టిన రీతిగా. కావున ఆయన చెప్పెను. ఇప్పుడు నేను మీ వద్దకు వచ్చినచో మరియు మీరంతా భాషలతో మాట్లాడుచూనున్నపుడు, తెలియని వ్యక్తి లోనికి వచ్చినప్పుడు వీరందరికి పిచ్చిపట్టినిదా ఏమిటి అని అనుకోరా? పిమ్మట బయటకు వెళ్ళిపోవుదురు. (ప్రశ్నలు మరియు జవాబులు 54-0515 ).

★ **భిన్న భోధ నెం :668 : సంఘక్రమము దేవుని ఆత్మను బయటకు నెట్టివేస్తుంది.**

★ **జాక్సన్ గారి యొక్క మాట :** ప్రతీ భౌతిక సంబంధమైన బోధకుడు కూడా సంఘక్రమాన్ని తన సంఘములో పెట్టినచో దాని అర్ధము ఏమనగా సహో॥ బ్రెన్‌హాం గారు దానిని తన సంఘములో పెట్టారు గనుక. అయితే అది దేవుని ఆత్మను బయటకు నెట్టివేస్తుంది. దేవుడు మీ సంఘక్రమము ద్వారా బంధీకాడు. ఈ వర్తమానములో ఏ ఒక్కరూ కూడా దేవుడు వారి జీవింతంలో వుంచిన వరములను ఆత్మ యొక్క వరములను ప్రదర్శించకుండా ఆపుచేయవలెనని చెప్పబడలేదు... ప్రజలు అనగా బోధకులు ఇలా చెప్పుచున్నారు ఆత్మ యొక్క వరములు మీద నాకు నమ్మకమున్నది అయితే నాకు వాస్తమైన విషయము కావాలని. అయితే నేను చెప్పినది వినండి నేను కూడా వాస్తవాన్ని కోరుకొనుచున్నాను. అయితే మీరు వెనుకాల దాచుకొనుటకు అనగా మీ సంఘక్రమము సరైనదే అని చెప్పుకొనుచూ కుంటి సాకులు చెప్పుకొనుచున్నారు. అయితే మీరు సంపూర్ణముగా లేఖనములను దాటి వెళ్ళిపోయారు.(అపొస్తలుల యొక్క కార్యాలయము 3వ భాగం ).

★ **E.O.D.H జవాబు:** దేవుని ప్రవక్త చెప్పినదేమనగా ఒక సంఘము క్రమములోనున్నచో అప్పుడు ఆత్మ యొక్క సంపూర్ణ కదలిక ఉంటుంది. అయితే ఆ వరములు ఒక క్రమములో ప్రయోగించనపుడు అపవిత్రాత్మలు కూడా లోనికి వస్తాయి.

★ **క్రమములోనున్న పరిపూర్ణ సంఘము-దేవుని ఆత్మ పరిపూర్ణముగా కదులును.**

★ **ప్రవక్త మాట :** "నేను ఎల్లప్పుడూ సంఘములోనికి వచ్చుటకు ఇష్టపడెదను; దానిని చూచుటకు నేను కోరుకొందును. నేను వెనుక ద్వారము నుండి గానీ, ముందు ద్వారము నుండి గానీ లోనికి వచ్చి, ప్రేక్షకుల వైపుగా చూచి సంఘమంతయూ పరిపూర్ణ సంఘముగా ఉంటే ఎంత బాగుంటుందని ఊహిస్తూ ఉంటాను. పాపము అచ్చట నిలువనేరదు; లేదు, ఆత్మ దానిని బయటకు పిలిచేస్తుంది. మీరు చూచారా? అచ్చట ఇక నిలువనేరదు. అది అననీయ సప్పీరాలు వలె. నీవు దానిని చేయరాదు. దానిలో పాపము ఉండరాదు... ఆ గుంపు... స్త్రీలను చూడండి, పురుషులు కూడా పరిశుద్ధాత్మ యొక్క శక్తి మరియు క్రమము క్రింద ఉన్నచో దేవుని ఆత్మ పరిపూర్ణముగా కదులుతుంది... **అదియే జీవము గల దేవుని సంఘము.** ఓ, నా యొక్క పాత దీన హృదయము... నేను నిల్చొని అటువంటి సంఘమును చూడవలెనని ఎంతో ఆశపడుచున్నాను. (నమ్మలేని నిజము 61-1210 ).

★ **ప్రవక్త మాట :** E-3... నేను ఆలోచించుచున్నదేమనగా క్రైస్తవ్యము అనేది ఒక క్రమము మరియు పౌలు గారి సంఘమును క్రమములో పెట్టుటకు వచ్చిరి మరియు సమస్త విషయాలు ఒక మర్యాదగాను, క్రమముగాను జరగవల్సియున్నది మరియు నేను నమ్ముచున్నదేమనగా దేవుడు దీనిని ఎంతో ఎక్కువగా గౌరవిస్తాడు అనగా దానిని మనము క్రమముగాను మరియు పరిశుద్ధాత్మ యొక్క శక్తి క్రింద ఉంచినచో అప్పుడు అదియే సంఘమునకు మరియు ప్రజలకు నాయకుడుగా ఉండగలదు. (అయ్యలారా మేము యేసుని చూచెదము 54-0328 ).

**★ అపవిత్రాత్మలు కూడా లోనికి రాగలవు :**

**★ ప్రవక్త మాట :** E-61... వారికి ప్రతీ మాటయు సత్యముగా ఉంటుంది. అది అలా కానిచో ఆ వ్యక్తి బలిపీఠము నొద్దకు వెళ్ళి వారిలో నుండి అపవిత్రాత్మను బయటకు పంపాలి. దేవుడు అబద్ధమాడడు. దేవుడు సత్యమే చెప్పాడు. చూచారా? పిమ్మట మీరు సంఘములో క్రమాన్ని కలిగియుండాలి.

... సంఘములోనున్న ఆ వరములన్నియూ, ప్రజలు వాటిని పొందుకుంటారు మరియు ఎలాగైనా వాటితో వెళ్తారు. పౌలు గారు చెప్పిన రీతిగా నీవు పిచ్చివాడవని ప్రజలు చెప్పారు... నీవు వరములను కల్గియుండవచ్చు అయితే నీ యొక్క సంఘకాపరి ఆ విషయములో విఫలమయ్యాడు... సంఘమును సరైన క్రమములో పెట్టుటకు అతడు విఫలమయ్యాడు. అది నిజము సంఘమునకు ఈ రోజు అదియే కావలెను. **సంఘము మొట్టమొదటిగా క్రమములోనికి రానివ్వండి** పిమ్మట అది నరకమును జయిస్తుంది.

... రాత్రి సంఘమునకు కావల్సినది ఏమనగా ఈ వరములను ఎలా నియంత్రించాలో అనేది, చూచారా? ఎందుకనగా అపవిత్రాత్మలు కూడా లోనికి రాగలవు మరియు నిజ ఆత్మలు ఏ రీతిగానైతే భాషలుతో మాట్లాడుతాయో అది కూడా అలాగే మాట్లాడుతాయి... అవన్నియూ ప్రవచనా వరములు మొ॥వన్నియూ క్రమములో పెట్టవల్సియున్నది. (దేవుని ఆత్మ ద్వారా నడిపించబడుట 56-0723 ).

**★ భిన్న భోధ నెం :669 : సహో॥ బ్రెన్‌హాం గారు చెప్పినదేమనగా ప్రేమ అనేది పరిశుద్ధాత్మకు సాక్ష్యాధారము కాదు గానీ వాక్యమును నమ్మటమే అని, కావున అతడు తప్పు అయి ఉన్నాడు.**

**★ జాక్సన్ గారి మాట :** సహో॥ బ్రెన్‌హాం గారు ప్రసంగించిన వేరొక అంశము మీద నేను విన్నాను. అదేమనగా ఆయన పరిశుద్ధాత్మ బాప్తిస్మమునకు సాక్ష్యాధారము వేరొక మార్గము ఉన్నట్లుగా మాట్లాడిరి... అదే ఆ చిన్న వ్యక్తి చెప్పెను,"ఇప్పుడు ప్రేమ అనేది అది కాదు"... ఆయన చెప్పెను "ఇప్పుడు మీరు ఒక కేథలిక్ బోధకున్ని తీసుకొనండి, అతడు గొప్ప ప్రేమ చూపిస్తాడు. కేథలిక్ ప్రజలు ఇతర ప్రజలకు చూపించు ప్రేమ కన్నా ఎక్కువైన ప్రేమ ఏదీ లేదు, వారు ప్రథమ చికిత్స చేస్తారు, వారు ఆసుపత్రులు కడతారు. మరియు అటువంటివి చాలా విషయాలు చేస్తారు."నేను (జాక్సన్) అనుకొనుచున్నదేమనగా మీరు ( W.M.B ) దానిని చెప్పుచున్నారు. అయితే అది కచ్చితముగా దేవుని ప్రేమ కాదని. అయినప్పటికీ ఆ విషయాలను చెప్పుటకు దేవుడు ఆయనను అనుమతించాడు. మరియు దేవుడు వారిలో ప్రతీ ఒక్కరినీ విడదీయుటకు మరియు విసిరివేయుటకు కొంత మందిని ఈ చివరి కాలములో ఇలా వాడుకుంటాడు.

**★ E.O.D.H జవాబు:** <u>పైన చెప్పబడిన మిస్టర్ జాక్సన్ గారి మాటలు మరియు ప్రవక్తను గూర్చి ఈయన మాట్లాడినవి గమనిస్తే, ఈయన ఈ కాలమునకు వర్తమానికుడు మరియు పెద్ద ప్రవక్తతో విభేదించినట్లుగా కన్పిస్తున్నది.</u> **అయితే ప్రవక్త సత్యము మరియు జాక్సన్ అసత్యం.**

పైన జాక్సన్ చెప్పిన మాటలను బట్టి ప్రవక్త కొన్ని సిద్ధాంత పరమైన బోధనల విషయములలో రెండు పరస్పర వ్యతిరేఖమైన మాటలు చెప్పినట్లుగా ప్రజలు ఎత్తిచూపుతారు. అయితే జాక్సన్ చెప్పినదేమనగా మనుష్యులను చెదరగొట్టుటకు మరియు వేరు చేసే క్రమములో దేవుడు కొంతమందిని అలా ఉపయోగించుకుంటాడు అని. అయితే చూడండి ఇది ఒక భిన్నమైన బోధ ఎందుకనగా అది మనుష్యులను దేవుడు అటూ, ఇటూ చెదరగొట్టే క్రమము అంట!. దేవుడు ఒక ప్రవక్త తప్పిదములు ద్వారా వర్తమాన విశ్వాసులను నిస్సహాయ స్థితిలోనికి, గందరగోళంలోనికి నెట్టినచో అప్పుడు అతడు (దేవుడు) న్యాయవంతుడు కాలేడు. దేవుడు అటువంటి వాటిని అనగా సంఘశరీరము నుండి ప్రజలను విడదీయుటకు చేసినచో న్యాయవంతుడు కాలేడు. అయితే చూడండి మిస్టర్ జాక్సన్ అను ఇతడు దేవుని వాక్యమును మరియు దేవుడు తన మహోన్నతమైన విధిని నెరవేర్చుటకు ఆయన యొక్క అభిషేకించబడిన ప్రణాళికను కూడా ఇతడు విభేదించుచున్నాడు.

బాప్తిస్మము ఇచ్చు యోహాను చెప్పినదేమనగా < ఆయన చేట ఆయన చేతిలోనున్నది ; ఆయన తన కళ్లమును బాగుగా శుభ్రము చేసి గోధుములను కొట్టులో పోసి, ఆరని అగ్నితో పొట్టును కాల్చివేయునని ఆయన వారితో చెప్పెను. > (మత్తయి -3:12 )

యోహాను తర్వాత క్రీస్తు యొక్క పరిచర్య ప్రారంభమైనది, ఆయన తన యొక్క కఠినమైన బోధనలు ఉపదేశములతో **ఎన్నిక చేయబడని వారి నుండి ఎన్నిక చేయబడిన వారిని వేరు చేసాడు.** ఇది నేటికినీ మారనది. ఈ దినము కూడా ప్రవక్త గారి యొక్క లోతైన ఉపదేశములతో మరియు వర్తమానములు ద్వారా ఎన్నిక చేయబడని వారు ఎన్నిక చేయబడిన వారితో వేరయ్యారు. అయితే చూడండి <u>ముద్రలు విప్పబడిన సమయము నుండి అబద్ధపు అభిశక్తులు బయటకు రావటం మొదలయ్యారు.</u>

మత్తయి -13-13... ఇందు నిమిత్తము నేను ఉపమాన రీతిగా వారికి బోధించుచున్నాను ఎందుచేతననగా మీరు వినుట మట్టుకు విందురు గానీ గ్రహింపనే గ్రహింపరు, చూచుట మట్టుకు చూతురు గానీ ఎంత మాత్రమును తెలుసుకొనరు.

యోహాను 6:51-66.... పిమ్మట యేసు వారితో ఈలాగు చెప్పెను, నేను నిశ్చయముగా మీతో చెప్పుచున్నదేమనగా మీరు మనుష్యకుమారుని యొక్క మాంసము తిని, ఆయన రక్తము త్రాగితే గానీ మీలో మీరు నిత్యజీవము గల వారు కాదు.

... ఆయన శిష్యులలో అనేకులు అప్పటి నుండి ఆయనను వెంబడించ లేదు. ఎందుకనగా ఇది కఠినమైన మాట, ఇది ఎవడు వినగలరని చెప్పుకొనిరి?

★ **భిన్న బోధ నెం :670: "ఏదేను వనములో రాక్షస బల్లులు (డైనోసర్స్ ) లేనేలేవు.అయితే అవి వేరే యుగానికి సంబంధించినవి.**

★ **జాక్సన్ యొక్క మాట :** నేను ఆయన (ఆయన అనగా సహో॥ బ్రెన్‌హాం -సంపా॥) చెప్పిన వేరే వర్తమానమును విన్నాను. అదేమనగా మన యొక్క ఏథేను వనములో రాక్షస బల్లులు (డైనోసర్స్ ) ఉన్నవని అతడు (ప్రవక్త) ఆకర్షించుటకు చెప్పాడు... ఆయన ఒక మానవునిగా అటువంటి మాట చెప్పారని నాకు తెలుసు... అయితే దేవుని వాక్య ప్రకారముగా, చరిత్ర ప్రకారముగా మరియు భూతత్వ శాస్త్రము(Geology) ప్రకారముగా ఏథేను తోటలో ఆదాము హవ్వలతో రాక్షస బల్లులు లేనే లేవు.... అవన్నియు వేరే యుగానికి చెందినవి. (అపొస్తలుల కార్యాలయము 3 వ భాగం నుండి ).

★ **E.O.D.H జవాబు:** మిస్టర్ జాక్సన్‌కు నిరూపించబడిన దేవుని ప్రవక్తకు వ్యతిరేఖముగా మాట్లాడుటకు మరియు అంతటి నీచమైన బుద్ధిహీనతతో మాట్లాడుటకు ఎటువంటి లేఖనాధారాలు లేవు. ఆదాము జంతువులకు పేర్లను పెట్టాడు అయితే ఆ పేర్ల విషయములో పరిశుద్ధగ్రంధము మౌనముగా లేదా. ఏ భిన్నబోధకుడైన **ఏదేను వనములో పలాన జంతువున్నది, పలాన జంతువు లేదు అని ఎలా చెప్పగలడు?** మిస్టర్ జాక్సన్ ఇప్పుడు నిశ్శబ్దముగా ఉండవల్సియున్నాడు ఎందుకనగా మిస్టర్ గాన్ (సింగపూర్) ఇప్పటికే నిశ్శబ్దమైపోయాడు.

★ **ప్రవక్త మాట :** దేవుని యొక్క గొప్ప చిన్న స్వర్గము ( పేరడైజ్ ) మరియు గొప్ప రాక్షసబల్లులు, మరియు మహా గొప్ప జంతువులు కైడా అవి హానికరముగా ఉండేవి కాదు, అవి చిన్న పిల్లలు వలె చాలా మృదువుగా ప్రవర్తించేవి...ఓ, ఏమి ఆ స్థలము--మహా గొప్ప పక్షులు వృక్షము నుండి వృక్షమునకు ఎగిరేవి. అయితే ఆదాము వాటికి పేర్లు పెట్టి పిలిచాడు ( సాతానుని ఏదేను 65-0829 ).

★ **భిన్న బోధ నెం: 671 : జాక్సన్ యొక్క అపొస్తలిక పరిచర్య మరియు ఇతరుల యొక్క పరిచర్య అనేది సహో॥ బ్రెన్‌హాం గారి యొక్క వర్తమానమును వేరు చేయడానికే ( జల్లించుటకే).**

★ **జాక్సన్ యొక్క మాట :** కొంతమంది చెప్పుచున్నదేమనగా వారు అపొస్తులులయందు విశ్వాసముంచారని అయితే దీని యొక్క సత్యమేమనగా వారు దీనిని అనగా ఈ వర్తమునమును ముట్టుకొనుటకు ఆ యొక్క అపొస్తలిక వరమును అనుమతించనిచో అప్పుడు దానిని వారు ఆపు చేస్తున్నట్లు అర్ధము...ఈ వర్తమానమును జల్లించుట కొరకు మరియు దీనిని జీర్ణించుకునే ఒక క్రమములో పెట్టుటకు ఆ పరిచర్య మీకు అవసరము.

★ **E.O.D.H జవాబు:** మలాకీ 4:5,6 ( ఏలియా ) యొక్క వర్తమానమునకు జల్లించవలసిన అవసరత లేదు; అనగా యేసు యొక్క వర్తమానమునకు లేక పౌలు గారి యొక్క వర్తమానమునకు కూడా అటువంటి జల్లింపు లేదు. పౌలు గారు తన వర్తమాన విశ్వాసులను ఆజ్ఞాపించినదేమనగా తన వర్తమానమును చీల్చివేయుటకు ప్రయత్నించినచో ఒక మనిషి గానీ లేక పరలోకము నుండి వచ్చిన దేవదూత గానీ శపించబడునుగాక. ( గలతీ 1 : 8-9 ).

మిస్టర్ జాక్సన్ మరియు మిస్టర్ గాన్ గారి ద్వారా తయారు చేయబడిన భిన్నమైన బోధనలు బయలుపరుస్తున్నవి ఏమనగా వారి యొక్క జల్లెడలకు చాలా పెద్ద పెద్ద రంధ్రాలున్నవి. ఎందుకనగా వారు దేవుని వాక్యమునకు మరియు మలాకీ 4 : 5-6 యొక్క ఏలీయా వర్తమానమునకు బదులుగా దెయ్యపు సిద్ధాంతాలను పెట్టిరి.

నిజవర్తమాన విశ్వాసులు మాత్రము దేవుని యొక్క ప్రవక్త ద్వారా పంపబడిన పరిశుద్ధ వర్తమునపు స్థానములో వాటిని వుంచలేరు. ఎందుకనగా తమకు తాముగా పిలుచుకున్న జాక్సన్ మరియు గాన్ గారి అపొస్తలిక పరిచర్యలు ఈ కాల వర్తమానమును ప్రతీ రూపములోను, ప్రతీ పద్ధతిలోనూ వంకర చేయుచూ వర్తమానమును మోసముతో, నయవంచనతో బోధించుచున్నారు.

ఈ యొక్క ఇద్దరు ఉరుముల అపొస్తలులు కూడా వాక్యమును మరియు వర్తమునమును వారి యొక్క ఒక కంటి నుండి వేరొక కంటికి చూడలేకున్నారు. మరియు వీరిద్దరి యొక్క సిద్ధాంతాలు ఒకే పోలికగా ఉన్నాయి. పోరాటములు, ఎడబాటులు, మరియు వారు ప్రకటించుకునే దాని మీద ఖండింపులు మరియు వీరిద్దరి యొక్క బోధనలు బయటకు వచ్చినవి. అయితే మిస్టర్ జాక్సన్ జీవించివుంటుండగానే ఇవి బయటకు వచ్చినవి మరియు వీరు ఒకప్పుడు కలిసికట్టుగా ఉండే వారు గానీ తర్వాత గొడవలు పడిరి.

## ఏడు ఉరుముల అపొస్తలుల మధ్య సిద్ధాంతపరమైన విభేదాలు, పోరాటములు మరియు అనైక్యత

సింగపూర్‌కి చెందిన రిచార్డ్ గాన్ మరియు జూనియర్ జాక్సన్ ఇద్దరూ 1970 వ సం॥ లో కలుసుకున్నారు మరియు ఆ దశకంలో వారు కొంతకాలము కలిసి ఉండేవారు. సింగపూర్ గాన్ గారు జాక్సన్ గారి పుల్‌పిట్ మీద ప్రసంగించారు. అయితే చిట్టచివరగా జాక్సన్ ప్రకటించినదేమనగా గాన్ యొక్క కొన్ని బోధనలు సత్యం, మరికొన్ని బోధనలు అసత్యం అని. అయితే గాన్ కూడా బోధించి ప్రకటించినదేమనగా తన యొక్క బోధనలు సత్యం మరియు జాక్సన్ గారి కొన్ని బోధనలు తప్పు అని.

అతడు గాన్ గారిని సరిదిద్దుతూ ఒక లేఖ వ్రాసాడు మరియు ఇక ముందు ఎన్నడూ తన యొక్క ( జాక్సన్ యొక్క ) సంఘమునకు రాకూడదని చెప్పాడు. ఇది ఇలా ఉంటుండగా జాక్సన్‌ని ఆ దినము కొరకు ఒక ముఖ్య అపొస్తలుడుగా అంగీకరించుటకు గాన్, జాక్సన్‌ని తృణీకరించి తప్పుగా ప్రకటించాడు.

★ **జాక్సన్ యొక్క మాట:** రిచార్డ్ గాన్ ఒక మంచి వ్యక్తి...అతడు ఈ ప్రపంచానికి చాలా మంచి విషయాలు తీసుకొని వచ్చాడు కానీ అతడు బోధించిన బోధనలన్నీ సత్యమేనని ప్రకటించుకొనుచున్నాడు. అయితే కొన్ని విషయాలులో అతనిని తప్పుగా నేను కనుగొన్నాను. ( ఆయన తప్పును బయలుపరుస్తూ జాక్సన్ మాటలు...) నేను రిచార్డ్ గాన్‌కు కొన్ని నెలలు క్రితము ఒక మాట పంపించాను. ఆయన మరల నా యొక్క సంఘమైన (FAITH ASSEMBLY)కి వస్తానని చెప్పినప్పుడు. అతడు వచ్చుట అది మంచిగా ఉండదని నేను చెప్పాను. (జాక్సన్ యొక్క పత్రిక ది కంటెండర్ నుండి... క్రీస్తు వధువు రెండవ భాగం నుండి).

...కాబట్టి అది రిచర్డ్ గాన్ గారు కావచ్చు లేక ప్రపంచంలో ఎవరైనా కావచ్చు, వారు బోధించిన బోధనలు ముద్రించినప్పుడు నేను వాటిని చూచినప్పుడు ఏ ఒక్క వ్యక్తి కూడా ఒక స్పష్టమైన చిత్రాన్ని ఇవ్వలేకపోతున్నారు. ( ది కంటెండర్ - క్రీస్తు యొక్క వధువు 3వ భాగం నుండి ).

★ **రిచార్డ్ గాన్ గారి మాట :** సహో॥ బ్రెన్‌హాం గారు నిష్క్రమించిన నుండి అనేక అబద్ధ బోధనలు వెళ్లుచూ ఉన్నవి...

ప్రపంచ వ్యాప్తముగా నేడు చాలా మంది నమ్ముచున్నదేమనగా అమెరికాలో గల ఇండియానా రాష్ట్రంలో జెఫర్‌సన్‌విల్ నందు నేడు దేవుని యొక్క ఒక ముఖ్య అపొస్తులుడు లేక క్రీస్తు సేవకుడు ఉన్నాడని... ఈ యొక్క ముఖ్య అపొస్తులునికి సమస్త క్రీస్తు యొక్క వధువు మరియు ఇతర అపొస్తులులు ఇతని బోధనలకు లోబడివలసియున్నదంట. అయితే ఇట్టి

రకమైన వారి బోధ ఒక భిన్నమైన బోధ.

... ఒక సేవకుడు సమస్త ప్రపంచానికి తనకు తానుగా ఒక ముఖ్య అపొస్తులునిగా ప్రకటించుకోవటం అది ఎంతో నీచాతినీచమైనది.

... ఒక వ్యక్తి తనకు తానుగా అనగా ఒక దేవుని సేవకుడు తాను ఒక ముఖ్య అపొస్తలుడని ప్రకటించుకుంటున్నాడంటే అతడు (జాక్సన్) నీకొలాయితుల ఆత్మల ద్వారా మోసగించబడియున్నాడని అర్థము. (గాన్ యొక్క వెబ్ సైట్ నుండి గ్రహించబడినది).

★ **E.O.D.H యొక్క ప్రతిస్పందన**: చూడండి ప్రియమైన దేవుని పిల్లలారా, ఈ ఇద్దరి అపొస్తలలు యొక్క అనైక్యత ఒక ముఖ్య అపోస్తలుడైన జూనియర్ జాక్సన్ డిశంబర్ 2004 సం॥ లో మరణించినంత వరకు కొనసాగింది.

ఇప్పుడు మేము వీరిద్దరే గాక ప్రపంచములో తాము కూడా ఏడు ఉరుములు అపొస్తలులుము అని చెప్పుకొనుచున్న వారి మధ్యనున్న అనైక్యత్యలు, పోరాటములు, నోటి జగడములు మరియు యుద్ధములు గూర్చి ఇప్పుడు చదువరులైన మీకు మేము కొంత సమాచారము ఇవ్వబోతున్నాము. వీరంతా ఎత్తబాటులోనికి వధువును సిద్ధము చేసి తీసికువెళ్తాము అని ప్రకటించుకొనుచున్నవారు. మరియు వారి ఉరుములు ఎంత వరుసగానున్నవో మీరే గమనించండి. వీరి ఉరుములు చివరిగా ముఖము లేని ఏడుగురు భిన్నమైన బోధకులుగా స్థాపించబడినవి. అవి వారి యొక్క బైబిలు గోపురము మీద అబద్ధపు ఉరుములుగానున్నవి. దేవుడు అచ్చట వారి భాషను తారుమారు చేసి వారిని ఏడు ఉరుములతో చెదరగొట్టినట్లుగా నున్నది. ఏడుగురు మనుష్యులు ద్వారా సమస్త వధువును ఐక్యము చేయగలము అనే వీరి సిద్ధాంతము ఇచ్చట వారి గందరగోళము ద్వారా వారి సిద్ధాంతము నాశనమైనది.

ఏడు ఉరుములే ఏడుగురు మనుష్యులు అని ప్రకటించుకొనుచున్న ఈ పరిచర్య వెనక ఉన్న మరియు అపొస్తలులుగా చెప్పుకొనుచున్న **ముఖ్యమైన వారిలో మొదటివ్యక్తి జాక్సన్, రెండవ వ్యక్తి రిచర్డ్ గాన్, మూడవ వ్యక్తి నార్వే నుండి అపొస్తలుడు అనిపించుకుంటున్నటువంటి Strommen , నాల్గవ వ్యక్తి జేమ్స్ అలెన్,** ఐదవ వ్యక్తి Bud Thompson, ( వీరు U.S.A లో గల పాస్టర్ జాక్సన్ గారి యొక్క సంఘమైన ఫెయిత్ అసెంబ్లీ, జెఫర్సన్‌విల్ ఇండియానా నుండి.) **ఆరవ వ్యక్తి ఆఫ్రికాలో గల నైజిరియా నుండి లాగోస్ వాసి అయిన బైబిల్ ఫెయిత్ టెబర్నికల్‌కు చెందిన ఆమోస్ సేగన్ ఒమొబొరియొవొ ఇతడు తన చుట్టూ అగ్నిగోళము వచ్చి మరియు ప్రభువు యొక్క దూత వచ్చి అతని చుట్టూ కొన్ని ఛాయాచిత్రములలో ఇవి కనిపించినవి అని తన బోధనలలో గొప్పలు చెప్పుకుంటూ ప్రకటించుకుంటున్నాడు.**

ముఖ్య అపొస్తలుడు అనిపించుకున్న జాక్సన్ గారి మరణం తరువాత మరియు అతని మరణము ముందుకూడా వీరి మధ్యలో అనేకమైన సిద్ధాంత విభేదాలు, ఐక్యత లేకపోవటం, వేరుపాటులు మరియు పోరాటములు మరియు ముఖ్య అపొస్తలుని స్థానముకొరకు వీరి మధ్య యుద్ధములే వీరిని బయటకు బయలుపరిచినవి.

జాక్సన్ గారు ఆ కార్యాలయము (Office)ను ప్రకటించుకొనుచుండగా సింగపూర్ గాన్ గారు కూడా దేవుడు తనకే ఆ మొదటి బహుమతిని ఇచ్చినట్లుగా అనగా తన పరిచర్యలో ఉన్నతమైన స్థానమును ఆపాదించుకున్నాడు.

**ఒమొబొరియొవొ మరియు అతని సంఘము ఒకప్పుడు గాన్ గారిని వెంబడించేవారు**. అయితే తదుపరి ఒమొబొరియొవొ అను ఇతడు సింగపూర్ గాన్‌ని తృణీకరించి జాక్సన్ ఒక ముఖ్య అపొస్తలుడని ప్రచారం చేయుట ప్రారంభించెను. పిమ్మట అపొస్తలుడైన జాక్సన్, గాన్‌కి తాను వ్యతిరేకంగా వ్రాసిన రెండు పుస్తకాలలో గాన్ యొక్క బోధనలు తప్పు అని చెప్పుచూ ఒమొబొరియొవొను అభినందించుచూ మరియు అతనికి లేఖ వ్రాస్తూ అతనికి ఆమోసు (AMOS ) అనే ఒక క్రొత్త పేరును ఇచ్చాడు.

జాక్సన్ గారి ఉత్తరమునకు రిచర్డ్ గాన్ ప్రత్యుత్తరము ఇస్తూ, అసలు ముఖ్య అపొస్తలుడే లేడు అని లేఖ వ్రాస్తూ, ఆ లేఖను తన అంతర్జాలము (website) నందు ఉంచాడు.

ఇది ఇలా ఉండగా **నార్వే నుండి** అపొస్తలుడు అని చెప్పుకొనుచున్న **స్ట్రామెన్** తన యొక్క స్వంత బోధనలను ప్రచారం చేసుకున్నాడు. అయితే ఇతని బోధనలును జాక్సన్ సరిచేశాడు, పర్యవసానంగా స్ట్రామెన్ గారు జాక్సన్‌ను తృణీకరించి

అతని దిద్దుబాటుకు వ్యతిరేకముగా పగతీర్చుకున్నాడు.

పిమ్మట అపొస్తలుడుగా ప్రకటించుకొనుచున్న ఒమొబొరియొవొ కూడా అపొస్తలుడైన స్ట్రామెన్‌ను సరిచేస్తూ, అతని క్రియలు వధువు మధ్య అనైక్యతను సృష్టించేవిగా ఉన్నవి గనుక, అతడు ముఖ్య అపొస్తలుని (జాక్సన్) మాట వినవలసినదే అని గద్దించాడు.

ఈయన పిమ్మట చెప్పినదేమనగా ఈ అపొస్తలుల మధ్య గందరగోళము ఉన్నది గనుక అర్హతలేని వ్యక్తిని తీసివేసి అర్హత గల వ్యక్తిని ఉంచుతాడు అని ప్రకటించాడు. అయితే వారి మధ్య ఈ వివాదము సమసిపోలేదు సరికదా సమస్య ముదిరి, పులిసిపోయి ఉరుముల అపొస్తలుల శిభిరములో బలము పుంజుకున్నది.

సుమారుగా జాక్సన్ గారి మరణానికి ముందు ఒక సంవత్సరం అపొస్తలుడైన **ఒమొబొరొయొవొ** తనకు ఒక ప్రత్యక్షత వచ్చినదని ప్రకటించుకున్నాడు. ఆ ప్రత్యక్షత ఏమనగా జాక్సన్ గారు బోధించుకొనిన రీతిగా అనగా సహో॥ బ్రెన్‌హాం గారు యేడు ముద్రల ప్రత్యక్షత గ్రంథములో నా తర్వాత రంగము మీదకు ఒక గొప్ప వ్యక్తి రాబోవుచున్నాడు అనే విషయమును జాక్సన్‌కు ప్రయోగించాడు.

2003వ సం॥ నవంబర్ మాసములో ఆయన ఒక పుస్తకమును ముద్రించాడు. ఆ పుస్తకము పేరు " రాబోవుచున్న అతడు ". దీనిలో ఆయన చెప్పినదేమనగా క్రీస్తు యొక్క రెండవ రాకడకు వెళ్లబోవు ముందు పరిచర్య జాక్సన్‌లోనే నెరవేరినది. ఇతడు ఇంకా చెప్పినదేమనగా జాక్సన్ గారి పరిచర్యను వెంబడించు ప్రజలు ఉన్నారు అయితే వారు ఆయన మరణిస్తాడు అని ప్రవచించుచున్నారు **గానీ ఒయొబొరియొవొ అతి ధైర్యముగా ప్రకటించినదేమనగా ఎత్తబడే వరకు జాక్సన్ చావనే చావడని.** ఇతడు కొన్ని కలలను మరియు దర్శనములను ఆధారము చేసుకుని ఇలా చెప్పాడు.

ఒమొబొరియొవొ అను ఇతడు ప్రకటించుకొనినదేమనగా తన యొక్క ప్రత్యక్షత విఫలము కాదు అని మరియు తన బోధనలు సహజాతీతమైన ప్రభువు యొక్క దూత ద్వారా మరియు అగ్ని బంతి ద్వారా నిరూపింపబడినవని ప్రకటించుకొన్నాడు.

ఆ పుస్తకము జాక్సన్ చేతిలో పడినది. మరియు జాక్సన్ యొక్క సహసేవకులు చెప్పినదేమనగా వారు ఒమొబొరియొవొ గారి పుస్తకమును జాక్సన్ గారు చదివియున్నారని చెప్పారు. అయితే ఆయన మరణము వరకు కూడా మరియు ఒమొబొరియొవొ యొక్క బోధన ఒక సంవత్సరం తర్వాత కూడా ఈ విషయమును దేవుని వాక్య ప్రకారముగా ఒమొబొరియొవొ యొక్క బోధ తప్పుగానున్నదని జాక్సన్ గానీ అతని సహసేవకులు గానీ సరిచేయకపోవుట గమనార్హం.

★ **ఒమొబొరియొవొ యొక్కమాట :** ...ఆ గొప్ప వ్యక్తి రంగము మీద రాబోవు ఆ ఘడియ బహుశా ఇదేనేమో...కేవలం ఒక వ్యక్తి...ఈ ప్రవచనాన్ని నెరవేర్చగలడు. అది అలా ఉండవలసియున్నది...ఐదు విధములైన పరిచర్యలో గల ముఖ్య అపొస్తలుడైన రేమండ్ జాక్సన్ గారి కన్నా ముందుగా అనగా ఇతడు రంగము మీదకి రాబోవు ముందుగానే సహో॥ బ్రెన్‌హాం గారు రంగము మీద నుండి వెళ్లిపోవలసియున్నాడు.

...యోహాను క్రీస్తును తన శరీరమందు గుర్తించి పరిచయం చేసిన రీతిగానే అనగా యోహాను 3:30 యొక్క ప్రవచనాన్ని అధికార పూర్వకముగా ప్రకటించుటకు మరియు సహో॥ బ్రెన్‌హాం గారు నా తర్వాత రాబోవు ఆ వ్యక్తిని గూర్చి చెప్పాడు. దాని అర్థము ఏమనగా మన యొక్క బహిరంగ ఒప్పుదలలోనున్నటువంటి అపొస్తలుడు... సహో॥ బ్రెన్‌హాం గారు పరిచయం చేశారు...అపొస్తలిక పరిచర్యలోనున్న క్రీస్తును అదే రీతిగా క్రీస్తు యొక్క రహస్యమైన రాకడకు ముందుగా వెళ్లేటటువంటి పరిచర్య...ఇది ఎఫెసీ పరిచర్యలోనున్న క్రీస్తు...ముఖ్య అపొస్తలుడైన అనగా ప్రధాన అపొస్తలుని కార్యాలయమైన క్రీస్తు యొక్క పరిచర్య ఈ దినము భూమి మీదనున్నది... ఇది తన అపొస్తలునిలోనున్న క్రీస్తే!...సహో॥ బ్రెన్‌హాం గారు క్రీస్తుని అనగా అదృశ్యమైన భూ సంబంధమైన శరీరము యొక్క క్రీస్తు పరిచర్యను పరిచయం చేశాడు. అవునండి! అది సంపూర్ణం! **అతని పేరే రేమండ్ జాక్సన్ గారు!...నేడు సొలొమోను కన్నా గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు.**

...చాలా మంది ప్రజలు సహో॥ జాక్సన్ గారు మరణిస్తారు అని చెప్పుచున్న విషయములో నేను మెలుకువ కలిగియున్నాను. మరియు ఆయన పరిచర్యను వెంబడిస్తున్న వారిని గూర్చి కూడా నేను మెళకువ కలిగియున్నాను మరియు

వారు జాక్సన్ గారి మరణమును గూర్చి ప్రవచించుచున్నారు. కావున వారు అలా కోరుకొనుచున్నారు! **ఇప్పుడు నన్ను మీకు ఒక విషయము చెప్పనివ్వండి: రాబోవుచున్న అతడు అనగా ఆ పంపబడిన మనుష్యుడు ఇక్కడ ఎత్తబాటు వరకు ఉంటాడు** మరియు ఎత్తబడే వరకు మీరు పోరాడవలసిన ఒకే ఒక వర్తమానము ఈ వర్తమానమే.

...మోషే తర్వాత నాయకునిగా యెహూషువ ఏ రీతిగా వచ్చునో ఆ రీతిగా...అయితే అతడు యెహోషువాకు తర్వాత వచ్చువానిని ఎందుకు లేపలేదు? దేవుడు ఎందుకు అలా చేయలేదు? ఎందుకనగా దేవుని యొక్క పని అంతటితో పూర్తయింది గనుక. (ఒమొబొరియొవొ యొక్క వర్తమానమైన "రాబోవుచున్న అతడు" నుండి).

★ **E.O.D.H ప్రతిస్పందన:** ప్రియులారా, చూడండి, మిస్టర్ జాక్సన్ యొక్క మరణము తర్వాత, ఒక సంవత్సరం తర్వాత సమస్త ప్రపంచము అట్టి భిన్న సిద్ధాంతమును కాలు క్రిందపెట్టి అణగద్రొక్కినది. ఎందుకనగా ఇది అబద్ధపు కలలు మరియు ప్రవచనములతో కూడిన అసత్య ప్రకటన. పర్యవసానముగా జాక్సన్ యొక్క స్వంత సంఘములో అతని తర్వాత వచ్చిన సేవకులు **ఒమొబొరియొవొ** యొక్క పుస్తకములో చాలా తప్పులువున్నాయని మరియు వాటిని జాక్సన్ గారి మరణము తర్వాతనే చదివి తెలుసుకొన్నామని ఒక లేఖ వ్రాసిరి. **మరియు ఒమొబొరియొవొ చెప్పిన మాటను వెనకకు తీసుకుని అతనికి ఒక బహిరంగ లేఖను అందరికీ వ్రాయమని వారు అతనికి సూచించిరి.** పిమ్మట వారు వారి యొక్క వెబ్‌సైట్‌లో ఒక బహిరంగ ఉత్తరమును ఉంచిరి. అయితే ఇట్టి కలవరమును మరియు హానికరమైన విషయాన్ని వీరు ఎలా రక్షించుకొనుచున్నారో మేము ఆశ్చర్యపడుచున్నాము.

**★ ఇదిలావుండగా ఒమొబొరియొవొ తన యొక్క ప్రత్యక్షత సరియైనదని తన్ను తాను సమర్ధించుకొనుచూ మొండి చేసి ఈ క్రింది విధముగా చెప్పాడు:**

" సహో॥ జాక్సన్ గారు...నా యొక్క పుస్తకము కొరకు ఒక బహిరంగ ఆమోదమును చెప్పాడు...2004వ సం॥, ఏప్రిల్ మాసము 24వ తారీఖున అతడు నన్ను ఈ ప్రపంచానికి పరిచయము చేశాడు...ఆయన నా పుస్తకమును రిఫర్ చేసినప్పుడు దానిని వైద్యుడైన లూకా రచనలతో సరిపోల్చాడు...మరియు నా పుస్తకమును అతడు ఆది నైసియా పితురుల రచనలతో పోల్చాడు. కావున ముఖ్య అపొస్తలుడైన జాక్సన్ గారికి నా గ్రంధముతో సమస్యలు లేనప్పుడు ఆయన వధువు పరిశుద్ధులుగా మీకు సమస్య ఏమిటి? (ఒమొబొరియొవొ యొక్క రాబోవుచున్న అతడు-సత్యము కొరకు యుద్ధముతో నా యొక్క వాదన నుండి).

ప్రియులారా చూచారా, **ఇదియును గాక మిస్టర్ జాక్సన్ గారి మరణము తర్వాత ఒమొబొరియొవొ అను ఇతడు తానే ఒక ముఖ్య అపొస్తలుడనని ప్రకటించుకున్నాడు.** మరియు **ఇతడు దైవికమైన యోహాను యొక్క పరిచర్యను నెరవేర్చే వ్యక్తిగా ప్రకటించుకున్నాడు.** మరియు ఒమొబొరియొవొ అను ఇతడు తన వెబ్‌సైట్‌నందు ప్రచురించినదేమనగా **జాక్సన్‌కు పరిపూర్ణమైన ప్రత్యక్షత లేదు** గానీ ఆ ప్రత్యక్షతను ప్రామాణికముగా **మోసుకొనిపోవువాడను నేనే అని ప్రకటించుకున్నాడు.**

నేను చెప్పిన ఈ వాస్తవాలన్నింటినీ జాక్సన్ యొక్క స్వంత సంఘము తన అంతర్జాలములో ప్రచురించినది. అలాగే గాన్ యొక్క వెబ్‌సైట్‌లో కూడా నున్నవి మరియు ఒమొబొరియొవొ యొక్క వెబ్‌సైట్ www.bftchurch.org లో ఉన్నవి మరియు వారి పుస్తకాలలో కూడా ఉన్నవి.

★ ప్రియులారా గమనించండి, ఇట్టి రకమైన వీరు మరియు వీరి పరిచర్యలు క్రీస్తు యొక్క వధువును ఎత్తబాటు కొరకు ఎలా సిద్ధం చేయగలరండి???

**★ జాక్సన్ యొక్క మిగతా భిన్నమైన బోధనలు ఈ క్రింద క్లుప్తముగా వ్రాయబడినవి :**

1) రోమా ఏడవ అధ్యాయము పునర్వివాహము గూర్చి చెప్పుట లేదు గానీ అది కేవలం ఒక మాదిరి మాత్రమే.

2) పౌలు గారు చెప్పినదేమనగా ఒక విశ్వాసి తన యొక్క అవిశ్వాసపు భాగస్వామి అతనిని

విడిచిపెట్టినచో అతడు మరలా పెండ్లి చేసుకొనవచ్చును.

3) యోబు గ్రంథములో చెప్పబడిన దేవుని కుమారులు దేవదూతలే.

4) దేవుడు సృష్టి చేయుచుండగా ఆయన సృష్టి పనిలో దేవదూతలు కూడా దేవునికి సహాయం చేసిరి.

5) నోవహు తన వాస్తవమైన తల్లిదండ్రులకు పుట్టిన సంతానము కాదు.

6) జంతువులు వాటి శరీరములోనికి అవి రాకముందే అవి ఆత్మజీవులుగా సృష్టింపబడినవి.

7) పరిశుద్ధ గ్రంథములో పేర్కొనబడిన పుత్ర స్వీకారము ( దత్తత ) అనేది దేవుని యొక్క కుటుంబములో ఒక క్రొత్త వ్యక్తి దత్తత పొందుకొనుటయే.

8) జారత్వము అనగా సంతోషము కొరకు చేసే ఒక క్రియ మాత్రమే.

9) బలిపీఠము క్రిందనున్న ఆత్మలు, వారంతా ప్రాచీన కాలము నుండి వచ్చినవారు కాదు.

10) ప్రపంచ యుద్ధములో చంపబడిన 60 లక్షల మంది ప్రజలు వారంతా రక్షించబడిన వారు కాదు.

11) ఆ ఇద్దరు ప్రవక్తలు మొదట మూడు బూరలతో ఇశ్రాయేలుకు తెగులు రప్పించెదరు.

12) మోషే మరియు ఏలియాలను వధించుట రెండవ అయ్యో( woe ).

13) వధువు తన యొక్క సింహాసనమును క్రీస్తుతో యెరూషలేములో కలిగియుండదు, గానీ అన్యజాతులతో బయటన కలిగియుండును. 14) దేవుని కుటుంబములో మనలను దత్తత తీసుకొనుట అనగా మనము నూతన శిశువులుగా జన్మించుట అని అర్థము.

⋆ **ముగింపు** : సహోదరీ, సహోదరులారా, గమనించండి యేడు ఉరుములలో ఒక ఉరుమును నేనే అని ప్రకటించుకొనుచున్న **ఒక ఉరుము చనిపోయినది**. మరియు మిగతా ఉరుములు ఒకరికొకరు పోరాడుకొనుచూ( fighting each other ) ఉన్నారు. మరియు వారి మధ్య ఐక్యత లేదు. **అయితే గమనించండి ఈ ఉరుముల అపొస్తలులు వధువును ఐక్యము చేయుటకు బదులుగా విడదీయుచున్నారు.** కావున ఈ యొక్క నా పని ఎవరైతే అట్టి పరిచర్యలను మరియు ఏడు ఉరుములే ఏడుగురు మనుష్యులు అనే భిన్నబోధను వెంబడించుచున్నారో **వారందరూ మేల్కొనవలెనని నేను మీకు ఈ పుస్తకము పంపుచున్నాను.** మరియు వారేమి వెంబడించుచున్నారో మరియు అది వారిని ఎక్కడకు నడిపిస్తుందో మేల్కొనవలెను. ఎంతమంది అయితే దేవుని పిల్లలు ఇట్టి రకమైన తప్పుడు మరియు సాతాను యొక్క బోధనలలో పట్టుబడ్డారో అటువంటి దేవుని పిల్లలందరూ మా యొక్క E.O.D.H (Exposition Of Damnable Heresies) (నాశనకరమైన భిన్నబోధనల యొక్క బయలుపాటు) యొక్క నిజాయితీ గల ప్రయత్నములు ద్వారాను పరిశుద్ధమైన ప్రయత్నము ద్వారా దేవుని పిల్లల నేత్రములు తెరువబడవలెనని కోరుకొనుచున్నాము.

2 పేతురు: 3:9 <కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గానీ యెవడునూ నశింపవలెనని యిచ్ఛయింపక, అందరూ మారుమనస్సు పొందవలెనని కోరుచు మీ యెడల దీర్ఘ శాంతము గలవాడై యున్నాడు.>

దేవుని పిల్లలంతా వర్తమునములో గల ఇట్టిరకమైన భిన్నబోధనలను మరియు అబద్ధపు అపొస్తలులు, **వర్తమానములోగల అంత్య కాలమందు అబద్ధపు అభిషక్తులను** మరియు వారి భిన్నమైన సిద్ధాంతములను మరియు వారి అబద్ధపు ఉరుములను ఖండించి నిజమైన ఉరుములు కొరకు సహనముతో వేచిఉండవలసినదిగా కోరుచున్నాము.

**దేవుడు మీ అందరికీ నిజ ప్రత్యక్షతనిచ్చి దీవించునుగాక !**

## –ఇట్లు క్రీస్తునిమిత్తం మీ దాసుడు... బ్రదర్: డాల్టన్ బ్రూస్

★ ***<u>మీ యొక్క సందేహాలు, ప్రశ్నలు, విమర్శలు ఏవైనా నాకు పంపగలరని కోరుచున్నాము:</u>***

**–క్రీస్తునందు ఆయన యొక్క దీన దాసుడు**

## బ్రదర్: డాల్టన్ బ్రూస్

*These Books are Printed, Published and Distributed on free of cost by the Author, Pastor: Dalton Bruce*

Bethel (The house of God)

Calcutta Road No.2, P.O.Box: 238.

**Freeport, Trinidad, West Indies.**

Fax: 18686360454/ Tel: +18686793281.

E-mail: mountainspring_@hotmail.com

website: www.bethelthehouseofgod.net

---

★ ***తెలుగులోనికి అనువదించి, పంపిణీ చేయువారు:-***

పాస్టర్: డి. జాషువా ఎబినేజర్

**ప్రభువైన యేసుక్రీస్తు సంఘం**

**పాతబొబ్బిలి-535 573**

**విజయనగరం (జిల్లా), ఆంధ్ర ప్రదేశ్.**

**ఇ-మెయిల్ :** joshua_ebenezer777@yahoo.com

Mobile: +91 9494238357, +91 9848229505.